మీ వెన్నంటే నేనున్నా..
-భరోసా ఇచ్చిన జగ్గారెడ్డి

సదాశివపేట డిసెంబరు 13, ప్రభాతవార్త:

మొదటి విడత పంచాయతీ ఎన్నికలలో కొండాపూర్ నుండి పోటీ చేసిన నరసింహారెడ్డి కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయాడు. అతని మనసును అర్థం చేసుకున్న జగ్గారెడ్డి నరసింహారెడ్డి కోరిక మేరకు సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. విశేషమేమిటంటే ఇంకా ఈ పదవీకాలం మూడునెలలు మాత్రమే ఉంది. సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేయడానికి ఉన్న సడాకుల కుమార్, రాజీనామా చేయడంతో ప్రస్తుతం వైస్‌చైర్మన్‌గా ఉన్న కంది కృష్ణ చైర్మన్‌గా ఇన్చార్జి బాధ్యతలు చూస్తున్నాడు. నరసింహారెడ్డి నియామకానికి సంబంధించి ప్రభుత్వ అనుమతి మేరకు తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడి నియామకపు ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు జగ్గారెడ్డి అన్నారు. వెంటనే దీనికి సంబంధించిన లెటర్‌పై జగ్గారెడ్డి సంతకం చేశారు.

ఘనంగా పంబా అరట్టు ఉత్సవం

హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో అయ్యప్పభక్తులు శనివారం పంబా అరట్టు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్ప దేవస్థానం నుండి అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాలను పురవీధులో ఊరేగింపుచేసి హుస్నాబాద్ ఎల్లమ్మచెరువులో ప్రత్యేక అభిషేకాలుచేసి తిరిగి దేవాలయంలో పునఃప్రవేశం చేసారు. అనంతరం స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ ఆకుల వెంకట్, గౌరవ అధ్యక్షులు సుద్దాల చంద్రయ్య, సురేందర్‌రెడ్డి, శివరామ్, శివ, సంపత్, నవీన్, ప్రవీణ్, శ్రీకాంత్, కోకంటి రవి, ఒగ్గోజు సదానందం, ఒగ్గోజు వెంకన్న, మాటూరి గోపి, నర్సింగ్, వంగ రాజిరెడ్డి, ప్రధాన అర్చకులు పోలోజు భానుమూర్తి, రామక పవన్‌శర్మ, నాయకులు గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, చిత్తారి రవి, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, వాల సుప్రజ నవీన్, వలపు రాజు, పున్న సధి, అయ్యప్పస్వాములతోపాటు తదితరులు ఉన్నారు.

మల్లన్న కళ్యాణానికి మంత్రులకు ఆహ్వానం

మంత్రి కొండా సురేఖకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

కొమురవెల్లి, డిసెంబరు 13, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని కొమురవెల్లిలో ఈనెల 14న నిర్వహించే శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని నూతనంగా ఏర్పడిన ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం రాష్ట్ర యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లను హైదరాబాద్‌లో కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. అలాగే జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి కళ్యాణానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు స్వామివారి ప్రసాదాలు, కండువాలు అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహ్మారెడ్డి, సభ్యులు చిగిరి కొమురయ్య, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, వెలుగుల మల్లేశం, గొరిగే రవి, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, మెరుగు నరేష్‌గౌడ్, పల్లె మహేష్ యాదవ్, నంగునూర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా
-మెదక్ ఎంపి రఘునందన్‌రావు

గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

శివ్వంపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త:

పిల్లుట్ల గ్రామ అభివృద్ధికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. శనివారం మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఎంపి రఘునందన్‌రావు, బిజెపి బలపరిచిన బొంది శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతుగా గ్రామంలో ప్రచారంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచే నిధులు వస్తాయని, గ్రామాల అభివృద్ధికి మరింత కృషిచేసి నిధులు మంజూరుచేయిస్తానని, తన వంతు సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, నాయకులు కొండలరావు, అశోక్ సాదుల, నారాయణగారి వినోద్, బాసంపల్లి శ్రీధర్‌గౌడ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో...

వెల్దుర్తి, డిసెంబరు 13, ప్రభాతవార్త:

ఒకసారి బిజెపి బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా ఎన్నుకుంటే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. శనివారం మండలంలోని యశ్వంత్ రావ్‌పేట, వెల్దుర్తి, చేరిలా, కోసంపల్లి గ్రామాల్లో బిజెపి అభ్యర్థుల తరపున నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ, ప్రజలు కాంగ్రెస్, టిఆర్ఎస్ పాలన చూశారని, ప్రస్తుతం బిజెపి బలపరిచిన అభ్యర్థి దండం ఆదర్శను గెలిపించి గ్రామాన్ని అభివృద్ధిపరచుకోవాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం గ్రామాల అభివృద్ధి జరగాలంటే కేంద్రం నుండి నిధులు రావాల్సి ఉంటుందని, అందుకు ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఉన్న బిజెపికి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే, గ్రామాలను అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామాల్లో మురికికాలువలు, సిసిరోడ్ల సమస్యలు పరిష్కరిస్తామని, అలాగే రోడ్లను అభివృద్ధి చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉందన్నారు. అందుకు ఒకసారి అవకాశం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, సీనియర్ బిజెపి నాయకుడు బుచ్చేసి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శేఖర్‌గౌడ్, నర్సింలు, మండలపార్టీ అధ్యక్షుడు దాసు, నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం
-ఎన్నికల సామగ్రి అందచేసిన అదనపు కలెక్టర్

ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామగ్రిని అందచేస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

ఝరాసంగం, డిసెంబరు 13, ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు ఈ నెల 14న జరుగనున్న 2వ విడత పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎంపిడిఓలు తెలిపారు. ఎన్నికలను పురస్కరించుకుని శనివారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఆయా పంచాయతీ ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామగ్రిని అందచేశారు. ఎన్నికల సామగ్రిని అందుకున్న సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనాల్లో తరలివెళ్లారు. ఎన్నికల సిబ్బందికి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

వనదుర్గమ్మ సేవలో ఎన్నికల పరిశీలకులు

పాపన్నపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త:

తెలంగాణలో ప్రసిద్ధిచెందిన ఏడుపాయల వనదుర్గమ్మను ఎన్నికల పరిశీ లకులు భారతి లక్ష్మినాయక్ దర్శించుకున్నారు. వీరికి సిబ్బంది ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతంపలికారు. అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వ హించి, కుంకుమార్చన నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శంకరశర్మ, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

ఎన్నికల విధులకు గైర్హాజరు అయితే కఠినచర్యలు
-ఉదయం 7గంటలకు ఓటింగ్ ప్రారంభించాలి
-జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ హైమావతి

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎన్నికల విధులకు గైర్హాజరు అయితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు. బెజ్జంకి మండల కేంద్రంలోని సత్యసాయి గురుకుల విద్యానికేతన్, చిన్నకోడూరు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం, సిద్దిపేట రూరల్ మండలం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను శనివారం ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్‌లు అన్నీ చెక్ చేసుకోవాలన్నారు. పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్, ఇతరత్రా సామగ్రి అన్నీ సరి చేసుకోవాలన్నారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం పోలింగ్ అధికారులు ఉదయం 6 గంటలకు అన్నీ సిద్ధం చేసుకొని 7గంటలకు ఓటింగ్ ప్రారంభించాలన్నారు. ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతాన్ని అందివ్వాలన్నారు. మధ్యాహ్నం 1గంట వరకు ఓటింగ్ కొనసాగాలని, తర్వాత ఓటర్లు లైన్‌లో ఉన్నవారికి ఓటు వేయడానికి అనుమతించాలని తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలన్నారు. కాగా, చిన్నకోడూరు ఎంపిడివో ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించకుంటే విధుల నుంచి సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులను ఉపసర్పంచ్ ఎన్నిక జరిగేవరకు బయటకు పంపించరాదని ఆమె అన్నారు. ఆమె వెంట ఆర్డీఓ రామ్మూర్తి, జడ్పి సిఈవో రమేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఆయామండలాల ఎంపిడివోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరులో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ హైమావతి

హైకోర్టు మొట్టికాయలతోనే ఎన్నికల నిర్వహణ
-అధిక స్థానాలు బిఆర్ఎస్ కైవసం
-గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక, డిసెంబరు 13, ప్రభాతవార్త:

హైకోర్టు మొట్టి కాయలు వేయడంవల్లనే సిఎం రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం కుకునూరుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి మోసం చేయడమే కాకుండా ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశాడని ఆరోపించారు. మండల కేంద్రాల్లో, మేజర్ గ్రామ పంచాయతీల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే గెలిచారన్నారు. 42శాతానికి పైగా బిఆర్ఎస్ గెలుపొందడం హర్షించదగ్గ విషయమన్నారు. అధికార పార్టీ ప్రజలను ప్రలోభాలకు గురిచేయడంవల్ల అతి తక్కువ ఓట్ల తేడాతో కొన్నిస్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోయారని తెలిపారు. రాష్ట్రంలో 2 సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకున్నవారికి బిల్లులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో సిఎం రేవంత్‌రెడ్డి పరిపాలన కొనసాగుతుందని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ప్రజలు చాలా చైతన్యవంతమైనవారని, ప్రభుత్వం చేస్తున్న పనులను గమనిస్తున్నారని అన్నారు. కుకునూరుపల్లి గ్రామ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.11 కోట్ల నిధులను కెసిఆర్ మంజూరు చేశారని వివరించారు. ఈ నెల 14న జరిగే ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే అధిక స్థానాల్లో గెలుపొందుతారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిస్క అమర్, మల్లం ఐలయ్య, మాజీ ఎంపిటిసి భూములుగౌడ్, శ్రీనివాస్, కనకయ్య, కొంత రాజు, బక్కని యాదగిరి, కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజాపాలనతోనే ఎన్నికల్లో అద్భుత ఫలితాలు
-కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్

నర్సాపూర్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనతోనే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుత ఫలితాలు సాధించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అత్యధిక అభ్యర్థులే విజయం సాధించారని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ ధీమా వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో మొదటి విడతలో కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన సర్పంచ్‌లు అత్యధికంగా విజయం సాధించారని, అదేవిధంగా రెండు, మూడు విడతల్లో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థులే సర్పంచ్‌లుగా ప్రజలు ఎన్నుకుంటారన్నారు. మెదక్ జిల్లాలో మొదటివిడత స్థానిక ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థులే విజయం సాధించారని తెలిపారు. అదేవిధంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం, నర్సాపూర్‌లోని కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే అత్యధికంగా గెలుపొందడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తున్న ప్రజాసంక్షేమ పథకాల అమలు, ప్రజాపాలన తీరుపై ప్రజలు విశ్వసించడం వల్లనే ఈఫలితాలు సాధ్య మైనట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీలైన టిఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ఎన్నో అసత్య ప్రచారాలు చేసినా, ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మిన నేపథ్యంలో ఈ ఫలితాలు వచ్చాయన్నారు. ప్రజాపాలనపై ప్రజలమెప్పుపొందిన కారణం గానే ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో. మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులకే అత్యధికంగా ఫలితాలు వచ్చాయన్నారు. మిగతా రెండు, మూడు విడతల్లో కూడా మొదటి విడతలో వచ్చిన ఫలితాలే వస్తాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో బిసిసెల్ మండల అధ్యనక్షులు రెడ్డిపల్ల అశోక్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆంజనేయులుగౌడ్ తదితరులు

నేడు సిద్ధిపేట డివిజన్‌లో రెండోవిడత పంచాయతీ పోరు
-పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసిన అధికారులు
-గ్రామాలకు తరలివెళ్లిన పోలింగ్ అధికారులు, సిబ్బంది

ఎన్నికల సామగ్రిని తీసుకుంటున్న పోలింగ్ అధికారులు

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలోని సిద్ధిపేట డివిజన్‌లో రెండోవిడత పంచాయతీ పోరులో 10మండలాల్లోని 182గ్రామ పంచాయతీలకు, 1644వార్డులకు ఈనెల 14న పోలింగ్ జరగనుండగా 10 గ్రామపంచాయతీలలో సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో 172గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగను న్నాయి. 172గ్రామపంచాయతీలలో 684మంది బరిలో నిలిచారు. అలాగే 1644 వార్డుసభ్యులకు గాను 273వార్డులు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 1371వార్డుస్థానాలలో 3644మంది బరిలో నిలిచారు. సిద్ధిపేట డివిజన్‌లోని భూంపల్లిలో 19 గ్రామాలకుగాను 3గ్రామాలు ఏకగ్రీవంకాగా, 16 గ్రామాలకు, బెజ్జంకి మండలంలోని 24గ్రామాలకుగాను 1గ్రామం ఏకగ్రీవం కాగా, 23గ్రామాలకు, చిన్నకోడూరుమండలంలో 28గ్రామాలకు 1గ్రామం ఏకగ్రీవంకాగా, 27గ్రామాలకు, దుబ్బాకలో 21 గ్రామాలకు 2గ్రామాలు ఏకగ్రీవంకావడంతో, 19 గ్రామాలకు, మిరుదొడ్డి 10, నంగునూర్‌లో 25 గ్రామాలకు 2గ్రామాలు ఏకగ్రీవంకాగా, 23గ్రామాలకు, సిద్దిపేటఅర్బన్‌మండలంలో 12గ్రామాలకు 1 గ్రామం ఏకగ్రీవంకావడంతో, 11గ్రామాలకు, నారాయణరావుపేట 11, సిద్దిపేటరూరల్ 15, తొగుట 12గ్రామాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధంచేసిన అధికారులు...

జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆధ్వర్యంలో రెండోవిడత గ్రామ పంచాయతీ పోరుకు సర్వంసిద్ధంచేశారు. డివిజన్‌లోని ఆయామండల కేంద్రాలలోని ఎంపిడిఓ కార్యాలయాల నుంచి ఎన్నికల దృష్ట్యా పోలింగ్ అధికారులు, సిబ్బంది శనివారం పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య పోలింగ్ సామగ్రిని తీసుకొని తమకు కేటాయించిన గ్రామాలకు తరలివెళ్లారు. ఉదయం 7గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు.

2గంటలకు ప్రారంభంకానున్న కౌంటింగ్...

అదేరోజు ఫలితాల వెల్లడి...

పంచాయతీపోరులో భాగంగా ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంటవరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ సమయం పూర్తికాగానే మధ్యాహ్నం 2గంటలకు ఓట్లలెక్కింపును ప్రారంభిస్తారు. మొదట వార్డు సభ్యులు ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. వార్డు సభ్యుల ఫలితాలు పూర్తికాగానే సర్పంచ్ ఓట్ల లెక్కింపుచేసి ఫలితాలను వెల్లడిస్తారు. సాయంత్రం వరకు వార్డు సభ్యుల ఫలితాలు పూర్తయ్యే అవకాశం ఉండగా, రాత్రి 8గంటలలోపు సర్పంచ్ అభ్యర్థుల ఫలితాలు వెలుబడనున్నాయి.

బండలగూడ పేరుతో డివిజన్ ఏర్పాటు చేయండి
-ఎమ్మెల్యే జిఎంఆర్‌కు వినతిపత్రం అందించిన బండలగూడ ప్రజలు



ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, డిసెంబరు 13, ప్రభాతవార్త:

పటాన్‌చెరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న జెపి కాలనీ డివిజన్ పేరును బండలగూడగా మార్చాలని కోరుతూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, పటాన్‌చెరు రామచంద్రాపురం సర్కిల్ జిహెచ్ఎంసి డివ్యూటీ కమిషనర్ సురేష్‌లకు బండలగూడవాసులు వినతిపత్రం అందించారు. శుక్రవారం రామచంద్రాపురం మాజీ ఎంపిపి, బండలగూడ మాజీ ఉపసర్పంచ్ నాలకంటి యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో అఖిలపక్షం బృంద సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రామచంద్రాపురం మండల పరిధిలో గ్రామపంచాయతీగా ఉన్న బండలగూడగ్రామాన్ని జిహెచ్ఎంసిలో విలీనంచేస్తూ పటాన్‌చెరు డివి జన్‌లో అంతర్భాగంగా చేర్చడం జరిగిందని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం జిహెచ్ఎంసిని విస్తరిస్తున్న క్రమంలో పటాన్‌చెరు డివిజన్‌పరిధిలో జెపికాలనీ పేరుతో నూతన డివిజన్ ఏర్పాటుచేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీచేయడం జరిగిందని తెలిపారు. బండల గూడ ప్రాంతాన్ని జెపికాలనీపేరుతో ఏర్పాటు చేస్తున్న డివిజన్లో కలుపుతూ ప్రతిపాదనలు పంపారని పేర్కొన్నారు. జెపి కాలనీ(267) పేరుకు బదులు బండలగూడ పేరును పెట్టడంతోపాటు జెపి కాలనీ, ఎంజిరోడ్, నాగులమ్మ గడ్డ, అంబేద్కర్‌కాలనీ, వెంకటేశ్వరకాలనీలను సైతం పాత డివిజన్లోనే కొనసాగించాలని వారు విజ్ఞప్తిచేశారు. ఇందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు చంద్రశేఖర్, ఖలీమ్, వెంకటేష్, దశరథ్, శ్రీశైలం, భరత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధిపేటలో నకిలీ వైద్యుని పట్టివేత

సిద్ధిపేట రూరల్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుప్రతి వైద్యుల నిర్లక్ష్యం బట్టబయలైంది. ఓ యువకుడు స్టెతస్కోప్, డాక్టర్ దుస్తులు వేసుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌గా చెలామణీ అవుతున్న నకిలీ డాక్టర్ వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి... నంగునూర్ మండలం రాజగోపాల్‌పేటకు చెందిన భానుప్రసాద్ గత కొద్దిరోజులుగా డాక్టర్‌లా తయారై ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుసంధానంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలో కలియతిరుగుతున్నాడు. నకిలీ డాక్టర్ వ్యవహార శైలిపై అనుమానం వచ్చిన సిబ్బంది, వివరాలు తెలపాలని కోరడంతో పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చిన వైద్యులు, పోలీసులకు సమచారం అందించారు. పోలీసులు భానుప్రసాద్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వెల్దుర్తి, డిసెంబరు 13, ప్రభాతవార్త:

మండలంలోని బస్వాపూర్ గ్రామం చెందిన మాదరబోయిన రాములు అలియాస్ రాంబాబు (45) ఈనెల 9న బస్వాపూర్‌లోని తన సొంత ఇంటిలో ప్రమాదవశాత్తు మెట్లపైనుండి జారిపడటంతో తీవ్రంగా గాయాలయ్యాయన్నారు. గాయపడిన రాములు హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ శనివారం మృతిచెందాడని పోలీసులు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతునికి భార్య రేనమ్మ, కూతురు, కొడుకు ఉన్నారని పోలీసులు తెలిపారు.

కుక్కల స్వైరవిహారం-భయాందోళనలో ప్రజలు

రోడ్లపై కుక్కలు తిరుగాడుతున్న దృశ్యం

సిర్గాపూర్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

మండలంలోని ఆయాగ్రామాల్లో కుక్కలబెడద అధికమయింది. గ్రామా ల్లోని రోడ్లపై విచ్చలవిడిగా తిరుగాడుతూ చిన్న, పెద్ద తేడాలేకుండా అడ్డొచ్చినవారిపై దాడిచేస్తూ గాయపరుస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనచోదకుల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. రయ్‌రయ్‌మంటూ దూసుకుపోతున్న ద్విచక్రవాహనానికి అడ్డుగారావ డం, వాహనంవెంట పరుగెత్తుతుండటంతో వాహనచోదకుల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి.

ఇందిరమ్మ క్యాంటీన్‌ల ఏర్పాటు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్‌లో ఇందిరమ్మ బ్రేక్ ఫాస్ట్ నెలకోల్పేందుకు చర్యలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, డిసెంబరు 13 ప్రభాతవార్త:

జిహెచ్ఎంసి గ్రేటర్ పరిధిలో భాగంగానే కంటోన్మెంట్ నియోజకవర్గం లో ఇందిరమ్మ(అన్నపూర్ణ) బ్రేక్ ఫాస్ట్ క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం రవాణా శాఖ మంత్రి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌లకు వినతిపత్రం అందజేశారు. జిహెచ్ఎంసి పరిధిలో 5 రూపాయ లకే ఇందిరమ్మ బ్రేక్‌ఫాస్ట్, అన్నపూర్ణ భోజనం సరఫర చేస్తున్నారని, అయితే కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల్లో ఈ పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ జిహెచ్ఎంసి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి : బానుక నర్మద

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న బోర్డు మెంబర్ బానుక నర్మద

కంటోన్మెంట్, డిసెంబరు 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని బోర్డునామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ తెలిపారు. బస్తీ బాటక కార్యక్రమంలో భాగంగా శనివారం 6వ వార్డు మహాత్మ నగర్‌లో ఆమె పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు,డ్రైనేజీలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు ప్రేమ్ కుమార్, రాజు,ప్రభు, ఖదీర్, మునియమ్మ, జమీన్,నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ నృత్యరీతులు, సంస్కృతి సంప్రదాయాలు
ఎంతో గొప్పవి : జపాన్ దేశ ఒడిస్సీ నృత్య కళాకారులు

జపాన్ దేశ ఒడిస్సీ నృత్య కళాకారులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త : భారతీయ నృత్యరీతులు, సంస్కృతి సంప్రదాయాలు తమపై ఎంతో ప్రభావితం చూపాయని జపాన్ ఒడిస్సీ నృత్య కళాకారులు వ్యాఖ్యానించారు. నాలుగు రోజుల భారత పర్యటన నిమిత్తం నగరానికి వచ్చిన జపాన్ దేశానికి చెందిన ఒడిస్సి నృత్య కళాకారులను చిక్కడపల్లిలో నవ్య నాటక సమితి, నృత్యమాల అకాడమీ ఆధ్వర్యంలో జపాన్ దేశ ఒడిస్సీ నృత్య కళాకారులు యుకియేసాటో, ఫుయుమి నరిటా, యుకాకో మాసేలను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జపాన్‌దేశ ఒడిస్సీ నృత్య కళాకారులు యుకియే సాటో, ఫుయుమి నరిటా, యుకాకో మాసే మాట్లాడుతూ భుబనేశ్వర్ లో ఒడిస్సి నృత్యంలో నిష్ణాతులైన వారి వద్ద శిక్షణ పొంది తమ దేశంలో కూడా నృత్య అకాడమీలను ప్రారంభించి తమ దేశానికి చెందిన వారికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వేమరాజు విజయ్ కుమార్, నిశ్చల సుధామాల మాధవిమాల, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం: కార్పొరేటర్

లింగంపల్లిలో పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి,, డిసెంబరు 13 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్‌లోని లింగంపల్లి గ్రామం, వెంకట్‌రెడ్డి కాలనీలో పలు సమస్యలపై, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. లింగంపల్లి విలేజ్ కమ్యూనిటీ భవనం పనులను కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమ్యూనిటీ భవనాన్ని త్వరలో పూర్తి చేయిస్తామన్నారు. అలాగే లింగంపల్లి విలేజ్, వెంకట్‌రెడ్డి కాలనీలో సీసీరోడ్లు దాదాపుగా పూర్తయ్యాయని, మిగిలిన రోడ్లు త్వరలో ప్రారంభించి పూర్తి చేయిస్తామన్నారు. తాగునీటి క్లోరినేషన్, దోమల నివారణ, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ భాస్కర్, డివిజన్ గౌరవ అధ్యక్షుడు వీరేశంగౌడ్, లింగంపల్లి విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవియాదవ్, కొయ్యాడ లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక రంగాల్లో యాదవులు ముందుండాలి

అఫ్జల్‌గంజ్, డిసెంబరు 13 ప్రభాతవార్త: రాష్ట్ర పర్యటన నిమిత్తం నగరానికి వచ్చిన ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్‌ను పలువురు యాదవులు మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు మందడి అంజన్‌కుమార్‌యాదవ్,రాజ్యసభ సభ్యులు మందడి అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి జై భవాని వ్యాయంశాల నిర్వాహకులు ఐతం జైహింద్‌యాదవ్ అఖిలేష్‌యాదవ్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

అఖిలేష్ యాదవ్‌ను సన్మానిస్తున్న జైహింద్ యాదవ్

అన్ని రంగాల వారి కృషితో సమాజ అభివృద్ధి

హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ

వివిధ రంగాలకు చెందినవారికి పురస్కారాలు ప్రదానం చేస్తున్న బండారు దత్తాత్రేయ

చిక్కడపల్లి, డిసెంబరు 13 (ప్రభాతవార్త):

సమాజ అభివృద్ధిలో వైద్యం, గానం, సామాజిక సేవ, విద్య వంటి అన్ని రంగాల వారి కృషి తోనే సాధ్యం అని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తేజస్విని కల్చరల్ అసోసియేషన్ అధినేత, ప్రముఖ గాయకుడు ఎస్.బి.సుధాకర్ ఆధ్వర్యంలో విఖ్యాత గాయకుడు ఘంటసాల జయంతి సందర్భంగా సినీ కవి ఆచార్య ఆత్రేయ రచించిన గీతాలాపన ప్రముఖ గాయకుడు సుధాకర్ స్వరసారథ్యంలో బృంద గానం చేశారు. సభను ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం ప్రారంభించగా, సభకు ఏపీ అధికార భాషా సంఘం పూర్వ చైర్మన్ పి విజయ్ బాబు అధ్యక్షత వహించిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారు దత్తాత్రేయ అమెరికాలో కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ చైర్మన్ వినోద్ కుమార్‌ను సేవా వదాన్య బిరుదుతో, అనితను ప్రతిభా సామ్రాజ్ఞి బిరుదుతో డాక్టరు సుంకోజి భాస్కరాచారిని నవ్య ధన్వంతరి అవార్డ్‌తో డాక్టర్ రఘురాం డాక్టర్ హిమ బిందులను, నవ జగతి ధన్వంతరి బిరుదుతో సురేఖ విజయలక్ష్మి, ప్రవీణ్ కుమార్‌లను సుస్వర గాన సుధాకర బిరుదుతో సత్కరించి మాట్లాడారు. మంచి పనిచేసేవారికి సత్కారం సత్ఫలితం ఇస్తుందన్నారు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ చైర్మన్ విజయబాబు మాట్లాడుతూ ఆత్రేయ గీతాలు విషాదం విరహం ప్రేమతో శ్రీతల గుండెకి తాకుతాయి అన్నారు. వేదికపై ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం ప్రభుత్వ అధికారి వెంకటాచారి సంఖ్యా శాస్త్రవేత్త దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొనగా సంస్థ స్థాపకుల రాణి సుధాకర్ సుధాకర్ పర్యవిక్షణ చేయగా గాంధీ వ్యాఖ్యానం వీణాపాణి మంత్ర ఉచ్చారణ అద్భుతంగా జరిగింది.

క్రీడాకారులతో కేంద్ర టిఎన్‌జిఓ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి

ముగిసిన టిఎన్‌జిఓ వార్షిక క్రీడా సంబురాలు

గన్‌ఫౌండ్రి, డిసెంబరు 13, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ, క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ నాన్ గజిటెడ్ ఉద్యోగుల హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ప్రతి ఏటా మాదిరిగానే ఈఏడు ఉద్యోగులకు వార్షిక క్రీడాలను పోటీలను నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, షటిల్, అథెటిక్స్ వంటి పలు క్రీడా విభాగాలలో ఉద్యోగులు తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడా ముగింపు ఉత్సవాలకు తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ఎస్ ముజీబ్‌హుస్సేనీ ముఖ్యఅథితులుగా విచ్చేసి విజేతలకు బహుమతులను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు, ఉద్యోగుల మధ్య బంధాలను బలోపేతం చేస్తాయన్నారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, కార్యవర్గసభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్,శైలజ, జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కె. శ్రీకాంత్, ఖాలేద్ అహ్మద్, శంకర్, గీత, ముఖీం ఖురేషీ, శ్రీధర్, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

దేవి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

చాంద్రాయణగుట్ట, డిసెంబరు 13 ప్రభాతవార్త : హరిహర పుత్ర శ్రీ అయ్యప్పస్వామి నామస్మరణంతో చాంద్రాయణగుట్ట పుర వీధులు మార్మోగాయి. శనివారం అయ్యప్ప సేవా సమితి, దేవి దేవాలయ మహా యజ్ఞ సమితి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్ప స్వామి 37వ మహా పడి పూజను అత్యంత వైభంగా నిర్వహించారు.పురోహితులు పరంకుశం సుధీర్ కుమారాచార్యులు, ప్రమోద్‌కుమార్ కార్వాంకర్లు గణపతి హోమం,శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజను జరిపారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు జగన్, రమేష్, నవీన్‌గౌడ్, గణేష్, వెంకటేష్ ముదిరాజ్, వెంకటరమణ పాల్గొన్నారు.

డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయం

కోర్టును ఆశ్రయించనున్న భాగ్యనగర్ పునర్నిర్మాణ సమితి

చార్మినార్, డిసెంబరు 13 ప్రభాతవార్త :

జిహెచ్ఎంసి చేపట్టిన డివిజన్ల పునర్విభన పూర్తిగా అశాస్త్రీయంగా,పాతబస్తీలోని ఓ పార్టీకి అనుకూలంగా ఉందని భాగ్యనగర్ పునర్నిర్మాణ సమితి ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. హరిబౌలిలోని అక్కన్న మాదన్న ప్రార్థన మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భాగ్యనగర్ పునర్నిర్మాణ సమితి అధ్యక్షులు జి.అరవింద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండ ఏక పక్షంగా డీలిమిటేషన్ చేశారని విమర్శించారు.కొత్తగా ఏర్పాటు చేసిన డివిజన్లలో కొన్నింటి పేర్లను తొలగించటంతో పాటు ఇష్టానుసారంగా విభజించారని, ఈ విషయమై జిహెచ్ఎంసికి ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. డివిజన్ల డీలిమిటేషన్ విషయమై అఖిల పక్ష పార్టీల నిర్ణయం మేరకు త్వరలో న్యాయ స్థానాన్ని ఆశ్రయించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు కె.వెంకటేష్, చేతన్ సూరి, పెద్దోజు రవీందర్‌చారి, ఎస్.పి.క్రాంతికుమార్, ఎం.విజయ్ కుమార్, డి.ప్రభాకర్, ఎ.సతీష్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సమావేశంలో ఐక్యతను చాటుతున్న అఖిల పక్ష నేతలు

అఖిలేష్ యాదవ్‌ను కలిసిన మహేష్ యాదవ్

అఖిలేష్‌యాదవ్‌ను కలిసిన మహేష్ యాదవ్...

బేగంపేట డిశంబరు 13,ప్రభాతవార్త: ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ ను మోండా మార్కెట్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు మహేష్ యాదవ్‌ను కలిశారు.నందిహిల్స్‌లోని కేటీఆర్ నివాసానికి వచ్చిన అఖిలేష్ యాదవ్ కు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మహేష్ యాదవ్ ను పరిచయం చేసారు.తన సోదర సమానుడని బీఆర్ఎస్ పార్టీ చురుకైన కార్యకర్త అని తలసాని పరిచయం చేసారు.

క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
షబ్బీర్ ఆలీ

బేగంపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త : క్రిష్టియన్ మైనార్టీల సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఎస్సీ, ఎస్టీ ఓబీసీ మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ అన్నారు. ఇండియన్ క్రిస్టియన్ జర్నలిస్ట్స్ కలెక్టివ్ ఆధ్వర్యంలో సీఎస్ఐ ఇనిసిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని ఆడిటోరియంలో శనివారం సెమీ క్రిస్మస్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా చర్చిల మరమ్మతుల నిర్మాణాలకోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా కేటాయించిన నిధుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఇండిపెండెంట్ చర్చిలు సౌకర్యాల లేమితో ఉన్నాయని వాటికి మొదటి ప్రాధాన్యతనివ్వాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. అలాగే చర్చిల్లో పనిచేసే పాస్టర్లు కూడా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారని, వారికి రూ 5వేల ఆర్థిక సహాయం ఇస్తామని మేనిఫెస్టోలో ఉన్నాయని, దాన్ని అమలు చేయాలంటే సరియైన వ్యవస్థ లేదని అన్నారు.అందువల్ల కేవలం 7మందికి మాత్రమే దీన్ని అందిస్తున్నామని అన్నారు.కొన్ని చోట్ల చర్చిల మీద క్రైస్తవుల మీద మతోన్మాదులు దాడులు చేస్తున్నారని ఇలాంటి వాటిని జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేది జర్నలిస్టులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అద్వయిజరీ కమిటీకి సూచనలు ఇవ్వాలని చెప్పారు. అలాగే క్రైస్తవులకు ఎలాంటి పథకాలు అందించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే దానిపై క్రైస్తవ జర్నలిస్టులు తమకు సూచనలు ఇవ్వాలని చెప్పారు.రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలోనే చర్చిల నిర్మాణాలు, శ్మశానవాటికల మరమ్మతుల కోసం సుమారు 130 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు.గత పదేళ్ల కాలంలో దేశంలో ఏమి జరుగుతుందో చూస్తున్నామని రాజ్యాంగ హక్కులపై దాడులు మైనార్టీలపై దాడులు పెరిగి పోతున్నాయని హక్కులను హరించి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.మత స్వేచ్ఛ అనేది లేకుండా పోతుందని,ఇలాంటి వాటిపై క్రిస్టియన్ జర్నలిస్టులు దృష్టి సారించాలని వీటిని సమాజం దృష్టికి తేవాలని ఆయన సూచించారు.జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ క్రిస్టియన్ జర్నలిస్టులందరూ ఒక వేదిక మీదికి వచ్చి క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.పాస్టర్ పురుషోత్తం ,పాస్టర్ సుశీల్ విక్టర్‌లు క్రిస్మస్ సందేశాన్ని అందించారు.కేక్ ను కట్ చేసి ఒకరి కొకరు క్రిస్మస్ శుభాకాక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా మైనార్టీ కమీషన్ వైస్ ఛైర్మన్ శంకర్‌లూర్, మాజీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మిన్నీ మాథ్యూ,మాజీ డీజీపీలు స్వర్ణజీత్‌సేన్, బాబూ రావు, మాజీ అదనపు డీజీ డిటి నాయక్,మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఎండి సబిత,ప్రొఫెసర్ స్టీఫెన్‌సన్, హిందూ రెసిడెంట్ ఎడిటర్ రవిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు జాన్ శశిధర్, సుశీల్ రావు, జోనారామారావు, జాషువా శ్యాంసన్, జోయల్‌కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న షబ్బీర్‌ఆలీ

సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ నాయకులు

బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

శేరిలింగంపల్లి,, డిసెంబరు 13 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ నియోజక వర్గ నాయకులు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ నేత మారబోయిన రవికుమార్ ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి, మల్లారెడ్డి, సంగారెడ్డి, శ్రీనివాస్,అల్లాపుద్దీన్ పటేల్ హాజరై ప్రసంగించారు. రాబోయే ఎన్నికల వరకు పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలన్నారు. ఇటీవల జీహెచ్ఎంసీ వార్డుల విభజనలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ మూడు డివిజన్లు గా విభజించారని రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయని, డివిజన్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, పార్టీ గెలుపుకు కలిసికట్టుగా పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్ యాదవ్, వెంకటిరెడ్డి, సాయినందన్,శ్రీకాంత్‌యాదవ్, శ్రీశైలం,సంతోష్ ముదిరాజ్, బాలరాజ్‌గౌడ్, ఎండీ గౌస్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామిదేవాలయానికి ఆర్థిక సాయం

శేరిలింగంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త : హిందూ, ముస్లిం సమైక్యతతో సోదరభావంతో మెలగటం మతసామరస్యతకు అద్దంపడుతుందని చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రేమ్‌నగర్ బ్లాక్ 2లో నిర్మిస్తున్న అభయ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి కొండాపూర్ డివిజన్ నాయకులు అల్లాపుద్దీన్ పటేల్ 50వేల నగదు(150 సిమెంట్ బ్యాగ్స్)ను ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయ నిర్మాణానికి అల్లాపుద్దీన్ ఆర్థిక సాయం చేయటం గొప్పవిషయమన్నారు.కొండాపూర్ డివిజన్‌లో సామాన్య ప్రజానికానికి, మైనార్టీ సోదరులకు ఆయన చేస్తున్న సహాయ, సహకారాలు గరి ంచదగినవని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మారబోయిన రవికుమార్, మల్లారెడ్డి, సంగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సంతోష్, బాలరాజ్,గౌస్,అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోయిగూడలో గ్యాల్మీ

సికింద్రాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త : బోయిగూడ జయప్రకాశ్ నగర్‌లో శనివారం నిర్వహించిన గ్యార్మి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, కార్పొరేటర్ హేమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రార్థనలు జరిపారు. కార్యక్రమంలో మహేందర్‌గౌడ్, గ్యార్మి కమిట్ అధ్యక్షులు ఎండీ పషు, అను, షేక్‌మసీం, ముక్క శ్రీనివాస్, అబ్బాస్‌ఖాన్, మారియో, నాగలక్ష్మీ, నీరజ్ పాల్గొన్నారు.

సిక్కిం మాజీ గవర్నర్ రామారావు జయంతి

రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

చిక్కడపల్లి డిసెంబరు 13, ప్రభాతవార్త : సిక్కిం మాజీ గవర్నర్ వి రామారావు 90వ జయంతి కార్యక్రమం రాంనగర్ గుండు చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. బిజెపి అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ శేషసాయి కొండిన్య ప్రసాద్, బాబు సుబ్రహ్మణ్యం, ఓంప్రకాష్, చంద్రశేఖర్, హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

'కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 30వేలు ఇవ్వాలి'

శేరిలింగంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావంతులకు ఉద్యోగావకాశాలు కల్పించకపోవటమే కాకుండా కాంట్రాక్టర్ కార్మికులకు కనీసవేతనం చెల్లించక పోవటం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర లోక్‌జనశక్తి పార్టీ లేబర్‌సెల్ జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు జి.సురేందర్ ఆరోపించారు.కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, విద్యావంతులకు ఉద్యోగావకాశాలను కల్పించలేకపోవడంపై భెల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా కూటి కోసం ఏదో ఉపాధి చేసుకుందామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ, ప్రైవేటురంగాలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మిక లకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించకపోవటంతో శ్రామికుల శ్రమదోపిడీ జరుగు తుందని ఆయన నిప్పులు చెరిగారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80ఏళ్లు కావస్తున్నా 76 ఏళ్లుగా భారత రాజ్యాంగ దినోత్సవాలు జరుపుకుంటున్నా ఇంకా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమకు తగిన కనీస వేతనాలు చెల్లించక లక్షలాది కుటుంబాలను పేదరికంలోనికి నెడుతున్నారన్నారు. నిజంగా ప్రభుత్వాలు పేదలపక్షంగా పాలన సాగిస్తే నెలకు 10నుంచి 15వేల వేతనాలు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. మూడు, నాలుగు దశాబ్దాలుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నేటికి ఇంకా 15 వేల రూపాయలు వేతనాలు చెల్లించటం దారుణ మన్నారు, నిత్యావసరాల దరలు, ప్రైవేటువిద్యా సంస్థలలో ఫీజులు, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఫీజులు, ఇంటి కిరాయి దినసరి ఖర్చులు చేస్తూ మధ్యతర గతి కుటుంబీకులు బ్రతికే పరిస్థితులు కనిపించ టం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్ప టికైనా స్పందించి కాంట్రాక్టు కార్మికులకు కనీసం వేతనం 30వేల రూపాయలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్ర రాజకీయాల్లో సత్తా చాటుతాం
ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్

హైదరాబాద్ డిసెంబరు 13 ప్రభాతవార్త : దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలలో ఇప్పటికే క్రియాశీలక రాజకీయాలలో రాణిస్తున్న ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయుఎంఎల్) రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనూ సత్తా చాటుతామని లీగ్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది మహమ్మద్ షకీల్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లీగ్ ముఖ్య నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో ఇప్పటికే సేవారంగంలో, క్రియాశీలక రాజకీయాలలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నేతలు రాణిస్తున్నారని మున్ముందు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక, జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా ఐయుఎంఎల్ పోటీ చేస్తుందన్నారు. తెలంగాణలో న్యాయం, సాధికారతతో కూడిన కొత్త శకానికి నాంది పలుకుతూ నేటి నుండి రాష్ట్ర రాజకీయాల్లో అధికారికంగా అడుగుపెడుతునట్లు ఆయన తెలిపారు. మైనార్టీలు, దళితులు, బీసీలు అణగారిన వర్గాల సమగ్ర సాధికారత కోసం, సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యంగా లీగ్ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో షాహీద బేగం, అస్పియా అహ్మద్ అల్ కసేరి, షేక్ చాంద్ పాషా, సయ్యద్ ఫయాజ్ హాష్మీ, మహమ్మద్ ఫజల్, షేక్ బాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహమ్మద్ షకీల్

తల్లిదండ్రులను ప్రతీఒక్కరూ గౌరవించాల్సిందే

తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. రమణాచారి

ఉడయవర్లును సాహితీ పురస్కారంతో సత్కరిస్తున్న రమణాచారి, విజయకుమార్ తదితరులు

నాంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త :

మనకు జన్మనిచ్

సర్పంచులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచులు

జిల్లేడు చౌదరి గూడెం, డిసెంబరు 13, ప్రభాతవార్త : జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు శనివారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో 24గ్రామ పంచాయతీలకు మొదటి విడత సర్పంచి ఎన్నికలు ఈనెల 11వ తేదీన జరిగాయి. 24 గ్రామపంచాయతీలలో 14 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారు. గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను కలిసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో కీలకంగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజుతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనురాగ్ యూనివర్శిటీ ఇంజినీరింగ్ విద్యార్థుల పరిశ్రమల సందర్శన

ఘట్కేసర్ రూరల్, డిసెంబరు 13, ప్రభాత వార్త: పరిశ్రమల సందర్శనతో ఇంజినీరింగ్ విద్యా ర్థులకు సృజనాత్మకత పెరుగుతుందని ఫాక్టరీ మేనేజర్ టి. రాజమహేందర్ అన్నారు. వెంకటాపూర్ అనురాగ్

అనురాగ్ యూనివర్శిటీ ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశ్రమల సందర్శనలో భాగంగా కిర్బి బిల్డింగ్ సిస్టమ్స్ ఫ్యాక్టరీని సందర్శించిన దృశ్యం

యూనివర్శిటీ మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు శనివారం పాశమైలా రంలోని కిర్బీ బిల్డింగ్ సిస్టమ్స్ అండ్ స్ట్రక్చర్స్ ఇండియా ప్రవేటు లిమిటెడ్ను సందర్శించారు. మెకానికల్లోని తర్మిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు పరిశ్రమను సందర్శించారు. సేఫ్టీఆఫీసర్ ఎస్.వి.డి. విజయ్కుమార్, ఇంజినీర్ మహేశ్లు విద్యార్థులకు వివిధ భవన నిర్మాణ విడిభాగాల తయారీ పద్ధతులు వివిధ రకాలైన వెల్డింగ్ పద్ధతులు, నాణ్యత ప్రమాణాలపై ప్రయోజిత అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్శనలో ఫ్యాక్టరీ మేనేజర్ రాజమహేందర్ విద్యార్థులు పలు విలువైన సూచనలు చేశారు. ఆడ్మిన్ సాయిబాబా, అధ్యాపకులు జి. అరుణ్రెడ్డి, కె. సందీప్ కుమార్, ఎం. మహేశ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పాపిరెడ్డి గూడ గ్రామ వార్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

కేశంపేట, డిసెంబరు 13, ప్రభాత వార్త: మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి వార్డు సభ్యులుగా గెలుపొందిన వారిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి. కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన వార్డు సభ్యులు కసబ్ జ్యోతి నరేందర్ జి,తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి,అబ్బి శీను,అబ్బి అశ్విని రామకృష్ణ,ఎం.స్వప్న

ప్రవీణ్,కె.చిన్న నాయక్,మాజీ సర్పంచ్ పల్లటి లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రామచందర్ తదితరులు తదితరులను శనివారం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నివా సంలో మర్యాదపూర్వకంగా కలిశారు.సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు మరియు మాజీ ప్రజా ప్రతినిధులకు బిఆర్ఎస్ నాయకులకు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రీతం, మల్లేశ్ ప్రచారం

ఘట్కేసర్ రూరల్, డిసెంబరు 13, ప్రభాత వార్త: గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీచేస్తున్న అభ్యర్థులను గెలి పించాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం కోరారు. ఘట్కేసర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్తో కలిసి రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని చల్లంపల్లి, కడ్తాల్ గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు, మద్దతు దారులతో కలిసి వారు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో భూపరిరక్షణ రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, ఘట్కేసర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, కడుపొల్ల రాజు, గంగారం రాజులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్తో కలిసి ప్రచారం చేస్తున్న మాజీ కౌన్సిలర్ మల్లేశ్

గ్రామాల అభివృద్ధికి ఆధారం కాంగ్రెస్

షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్రెడ్డి

షాద్నగర్, డిసెంబరు 13, ప్రభాత వార్త: గ్రామాల అభివృద్ధికి ఆధారం కాంగ్రెస్ పార్టీ అని గ్రామ స్వరాజ్యానికి మూలాధారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని కేశంపేట మండలం తొమ్మిది రేకుల సర్పంచ్ కవితా కరుణాకర్, నిర్దవెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, బోదునం పల్లి సర్పంచ్ నాగేశ్వర్, మంగలి గూడ గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి, పాటిగడ్డ గ్రామ సర్పంచు శ్యామల అఖిల్ లు శనివారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా నూతన సర్పంచులుగా ఎన్నికైన వారిని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్రెడ్డి కూడా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిపోయిందని గత సర్కార్ చేసిన అనేక తప్పిదాల వల్ల గ్రామాల్లో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నోచుకోక ఎంతో మంది సర్పంచులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయని గత ప్రభుత్వంలో గ్రామ స్వరాజ్యాన్ని అపహాస్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ లో ప్రజా పాలన చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఎన్ని కష్టనష్టాలు ఎదురైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని ప్రజలకు కావలసిన పథకాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారని ఇది ప్రజా ప్రభుత్వమని ఆయన అన్నారు. నూతన సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేసే దిశగా ముందడుగు వేయాలని ప్రభుత్వం వారి అండగా నిలబడుతుందని అనేక గ్రామాలకు తన మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచిన ప్రతిచోట గ్రామ అభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతుందని అన్నారు.

నూతన సర్పంచులతో మాజీ ఎమ్మెల్యే

అధికారులు ఎన్నికల నిబంధనల మేరకు పని చేయాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్

మోమిన్పేట్, డిసెంబరు 13, ప్రభాతవార్త : రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ు సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శనివారం మోమిన్పేట మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారుల ు ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల ు పూర్తి నమ్మకంతో, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అధికారులు స్వంతనిర్ణయాలతో కాకుండా ఎన్నికల నిబంధనల మేరకు పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నత అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే చాలామంది గతంలో జరిగిన ఎన్నికల్లో విధులు నిర్వహించారని, అట్టి అ నుభవంతో ఎన్నికల ు పారదర్శకంగా, ఎలాంటి భయము లేకుండా నిర్భయంగా విధుల ు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రిటర్నింగ్ అధికారులు తమకు ఉన్న పూర్తి అధికారాలతో ఎన్నికల ు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్తో పాటు ఆర్డీఓ వాసు చంద్ర, నోడల్ అధికారి సదానందం, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో సృజన సాహిత్య, ఎంఇఓ మల్లేశం, ఎంపిఓ యాదగిరి, సంభందిత ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.

ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్జైన్

కొలువుదీరిన కొత్త సర్పంచ్‌లు

కేశంపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త : మొదటి విడత ఎన్నికల్లో కేశంపేట మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలో కొలువుదీరిన కొత్త సర్పంచులు మెజారిటీలవారీగా 1.కేశంపేట మండలంలో స్వతంత్ర అభ్యర్థి అత్యధికంగా 1,009 ఓట్లతో బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్ లు ఘన విజయం సాధించారు. 2.కొండారెడ్డిపల్లి గ్రామా నికి చెందిన పల్లె ఆనంద్ కుమార్ విజయం సాధించారు. 3.అల్వాలలో లంకాల సురేష్ రెడ్డి(173) ఓట్లు, 4. భైర్ఖాన్ పల్లి భైకని శమంత(204), 5.బొదునంపల్లి ఎదిరే నాగేష్ 19), 6.చింతకుంటపల్లి పోచమోని రమేష్ (49), 7.చౌలపల్లి వజ్రమ్మ(228), 8.దత్తాయపల్లి మామిడిపల్లి భాస్కర్(80),9. ఎక్లాస్ ఖాన్ పెట ఎల్లనమోని హరిశేఖర్ యాదవ్(446), 10.ఇప్పలపల్లి మంద మంజుల(73), 11.కాకునూర్ బుడోళ్ల రాజు(9), 12.కొనాయపల్లి సొప్పరి ధనలక్ష్మి రామకృష్ణ ముదిరాజ్. (105), 13.కొత్తపేట పట్లూరి హైమావతి(192), 14.లేమామిడి దిద్దెల సులోచన(529).

15.లింగంధన నాగిళ్ల వెంకటయ్య(161), 16.మంగళగూడ కొట్ట నరేందర్ రెడ్డి (35), 17.నిర్దవెల్లి చెదురువెల్లి భాస్కర్ గౌడ్ (252), 18.పాపిరెడ్డిగూడ చాకలి శశి రేఖ(186), 19.పాటిగడ్డ శ్యామల అ ఖిలేష్ (23),20. పోల్కొని గుట్టతాండ రాత్లావత్ భాస్కర్(11), 21.పోమాల్ పల్లి బి. స్వప్న భూపాల్ రెడ్డి(25), 22.పుట్లోనిగూడ కాట్రావత్ చప్లి భాస్కర్(172), 23.సంగెం వేణుగో పాల్(99) 24.సంతాపూర్ బర్కం యాదయ్య(98), 25.సుందరాపురం నేనావత్ భారతి రవీందర్ (62), 26.తొమ్మిదిరేకుల బీస కవితాకరుణాకర్ రెడ్డి(123), 28.తూర్పుగడ్డతండా, కేతావత్ తౌర్య(15), 28.వేములనర్వ పల్లె మోని సువర్ణ చిన్న నర్సింలు ముదిరాజ్ (271) ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 29.దేవునిగుడితండాలో పాతులవత్ సుజాత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పాటిగడ్డని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

షాద్నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" పాటిగడ్డ సర్పంచ్ శ్యామల అఖిల్ను అభినందించిన ఎమ్మెల్యే

షాద్నగర్, డిసెంబరు 13, ప్రభాతవార్త : పాటిగడ్డ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని గ్రామంలో ఏ సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని పూర్తిస్థాయిలో గ్రామ అభివృద్ధికి సహ కరిస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలం పాటిగడ్డ గ్రామ సర్పంచిగా సంచలన విజయం సాధించిన నవ యువకుడు శ్యామల అ ఖిల్ను ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ అభినందించారు. సర్పంచ్గా గెలిచాక మర్యాదపూర్వకంగా శ్యామల అ ఖిల్ ఆయనను కలుసుకోవడానికి ఆయన స్వగృహానికి గ్రామ పెద్దలతో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా అఖిల్ ను చూసి ఎమ్మెల్యే ముచ్చట పడ్డారు. చిన్న వయసులోనే పాతికేళ్ల వయసులో గ్రామ సర్పంచ్ గా సంచలన విజయం సాధించి కాంగ్రెస్ గౌరవాన్ని నిలబెట్టినందుకు ఆయనను ప్రత్యేకంగా భుజం తట్టి అభినందించారు. గ్రామ అభివృద్ధి బాధ్యత తనదని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యేని కలిసిన పాటిగడ్డ సర్పంచ్

గ్రామానికి వచ్చే చోట కాలువపై వంతెన నిర్మాణం చేయాలని సర్పంచ్ శ్యామల అఖిల్ ఎమ్మెల్యేను కోరగా వెంటనే వాటి పనులను పూర్తి చేయిస్తానని అంతేకాకుండా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. ఏ అభివృద్ధి ప్రణాళికలు ఉన్న వెంటనే అమలు జరిగేలా అధికారులతో మాట్లాడతానని నవయుకుడిగా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత శ్యామల అఖిల్ పై ఉందని సూచించారు.రాజకీయాలకు అతీతంగా క్రమపాలన అందించాలని ఎమ్మెల్యే అఖిల్ కు సూచించారు. చిన్న వయసులో రాజకీయాల్లోకి రావడం శుభ పరిణామం ఆయన అభినందించారు. అనంతరం సర్పంచ్ శ్యామల అఖిల్ ను కండువాతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాటిగడ్డ గ్రామ పెద్దలు పాటిగడ్డ సర్పంచ్ అఖిల్ పాపిరెడ్డి, ఆరోగ్య రెడ్డి, సంసన్ రెడ్డి, జయరాజ్ రెడ్డి, నవీన్ రెడ్డి, రమేష్, రవి, సంజీవ్, భాను, సురేష్, గోపి, పరమేశ్వర తదితరులను ఎమ్మెల్యే అభినందిస్తూ ప్రత్యేకంగా సన్మానించారు.

పాషపూర్లో ఇరువర్గాల మధ్య ఘర్షణ

పెద్దేముల్, డిసెంబరు 13, ప్రభాతవార్త: ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొన్న సంఘటన పెద్దేముల్ మండలంలోని పాషపూర్లో చోటు చేసుకుంది. పాషపూర్లో శుక్రవారం రాత్రి ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. శనివారం తాండూరు రూరల్ సిఐ ప్రవీన్కుమార్ రెడ్డి, పెద్దేముల్ ఎస్ఐ శంకర్ పర్యవేక్షణలో ఇరు వర్గాలకు సంబందించిన వ్యక్తులను పోలీస్స్టేషన్కు పిలిపించారు.ప్రతి వర్గం నుంచి శాంతి భద్రతలు పాటిస్తామని, ఎలాంటి శాంతి భంగం జరగకుండాముందస్తుగా రెండు వర్గాల వ్యక్తులను మండల రెవిన్యు అధికారి ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీన్కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవిషత్తులోఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఇరువర్గాలు సంమయనం పాటించాలని అన్నారు. బాండ్ నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైన ఉపేక్షించ బోమని అన్నారు.ఒక వేళ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న సిఐ ప్రవీన్ కుమార్ రెడ్డి

వేముల నర్వ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట, డిసెంబరు 13, ప్రభాత వార్త: వేముల నర్వ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన సువర్ణ చిన్న నరసింహా ముదిరాజ్, ఉప సర్పంచ్ రమేష్ నాయక్, వార్డు సభ్యులను శనివారం షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో పూల బొకే శాలువాతో ఘనంగా సన్మానించిన, శుభా కాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యేశంకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని గ్రామంలో ఎలాంటి సమస్యలు దృష్టికి వచ్చిన వెంట నే వాటిని పరిష్కరించాలని కేశంపేట మండలంలోని వేములన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, గ్రామాన్ని అభివృద్ధి చేసేం దుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కటిక మంజుల మల్లేష్, ఆనంద్ రెడ్డి, మల్లేష్, మల్లయ్య, కృష్ణయ్య, చిర్ర శీను, వడ్డే మహేష్, శ్రీకాంత్ గమనించిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్

శుభాకాంక్షలు తెలిపిన యాదవ సంఘం నాయకులు రఘునాథ్ యాదవ్

కేశంపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన కేశంపేట మండల కేంద్రానికి చెందిన బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్ ను షాద్నగర్ యాదవ సంఘం నాయకులు రఘునాథ్ యాదవ్ శాలువా పూల బొకేలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొజ్జం సంతోషం శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ కేశంపేట ప్రజలు నాపై నమ్మకంతో నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు. ప్రజలకు విధేయుడుగా ఉండి అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సంతోషా శ్రీశైలం యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశంపేట తాజా మాజీ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి, తోపాటు షాద్ నగర్ నియోజకవర్గం యాదవ సంఘం నాయకులు యన్. రఘునాథ్ యాదవ్, తోపాటు మల్లేష్యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అశోక్ యాదవ్ పాల్గొని నూతన సర్పంచ్ ను అభినందించారు.గ్రామ అభివృద్ధికి కలిసి పనిచేయాలని అందరి మన్నాళ్లు పొందాలని సూచనలు చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్యవైశ్య సర్పంచులకు సన్మానం

ఆర్యవైశ్య సర్పంచులను సన్మానిస్తున్న దృశ్యం

షాద్నగర్, డిసెంబరు 13, ప్రభాత వార్త: ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల షాద్నగర్ ఆధ్వర్యంలో నియోజకవర్గం కొత్తూరు మండలం గూడూరు సర్పంచ్ గా ఎన్నికైన ఉప్పల దయానంద్ గుప్తా, ఫరూక్నగర్ మండలం భీమారం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఎలుకుర్తి గీత వీరేశం గుప్తాను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పట్టణ అధ్యక్షుడు మలిపెద్ది శ్రీనివాస గుప్తా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయం సాధించిన సర్పంచులను శాలువా జ్ఞాపికతో సన్మానించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేసి సమాజంలో మంచి గుర్తింపు సాధించి మరిన్ని పదవులు ఆశించాలని ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు సర్పంచులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం షాద్ నగర్ కార్యదర్శి గందే శంకర్ కోశాధికారి పోల శశిధర్, మాజీ అధ్యక్షులు యంసాని శ్రీనివాస్, పెద్ది రామ్మోహన్, తాటి విజయ్ కుమార్, ఉప్పల శివ, దండు రామ్మోహన్, అవోపా రంగారెడ్డి జిల్లా సౌత్ శాఖ అధ్యక్షులు తాటి రామచంద్రుడు ఆవోప జిల్లా కార్యదర్శి జి బాల రాజేష్, కోశాధికారి గుడిపల్లి వెంకటరమణ, రాష్ట్ర శాఖ కార్యవర్గ సభ్యులు పెండ్యాల జగదీశ్వర్ , అవోపా జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పెండ్యాల నీరజ, కార్యదర్శి తాటి సుమలత, వాసవి క్లబ్ అధ్యక్షులు కల్వ మాణిక్యం, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలత, ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

దినేష్ను దారుణంగా కొట్టడం బాధాకరం

బిఆర్ఎస్ షాద్నగర్ పట్టణ మహిళా నాయకురాలు ఉమాదేవి

షాద్నగర్, డిసెంబరు 13, ప్రభాత వార్త: బిఆర్ఎస్ పార్టీలో నాయకులు కార్యకర్తలు అందరూ సమానమని పెద్ద నాయకులు కార్యకర్తలను తమ బిడ్డల్లా భావించాలని ఒక కుటుంబ సభ్యులుగా ఆదరించాల్సిన వారు ఇలా విచక్షణారహితంగా దాడులు జరిపితే ఎలా అని బిఆర్ఎస్ షాద్ నగర్ పట్టణ మహిళా నాయకురాలు ఉమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేటలో సర్పంచ్ అభ్యర్థి పశువుల ప్రవీణ్ పై దాడి దౌర్జన్యం చేస్తున్నారన్న సమాచారంతో అతనికి అండగా నిలిచి పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లడానికి అండగా నిలిచేందుకు వెళుతున్న షాద్ నగర్ బిఆర్ఎస్ నాయకులు దినేష్ సాగర్, మధుసూదన్ రెడ్డి, సుధీర్ లపై స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ రవి యాదవ్, మురళి యాదవ్ తదితర అనుచరులు చేసిన దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఏదైనా తప్పు జరిగితే ఒకవేళ పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని, నిరభ్యంతరంగా పోలీసులకు పట్టించవచ్చని కానీ చట్టాన్ని చేతిలలోకి తీసుకొని విచక్షణారహితంగా దాడులు జరిపి వాహనాలను ధ్వంసం చేయడం లాంటి చర్యలు సమంజసం కాదని ఆమె తెలిపారు. మన పార్టీకి చెందిన వాళ్లు అన్న కనీస అభిమానం ప్రేమ లేకపోతే ఎలా అని ఆమె ప్రశ్నించారు. గత ఎన్నికల్లో దినేష్ తదితర యువకులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య తరఫున ప్రచారం చేశారని వారికి ఎంతగానో మేలు చేశారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పార్టీలోని కార్యకర్తలు నాయకులు అందరూ ఒక కుటుంబ సభ్యుల లాంటి వారని ఏం జరిగిందో తెలుసుకోకుండా దాడులకు దిగడం అనాగరిక చర్య అని ఆమె స్పష్టం చేశారు. పోలీసు వాహనంలో రక్షణగా కూర్చోబెట్టినప్పటికీ వాహనంలోకి ప్రవేశించి కూడా దినేష్పై జరిగిన దాడికి తను ఎంతగానో బాధపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని సదర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓపై కూడా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ దాడిలో ఒకవేళ యువనాయకుల ప్రాణాలు పోయి ఉంటే ఏం జరిగేది? అని ఒకసారి ఆలోచించుకోవాలని ఆమె హితవు పలికారు. మనలో మనమే కొట్టుకుని చస్తుంటే ఇతర పార్టీ వాళ్లకు లోకువ కామ రాజకీయాల్లో అసలు ఉండాల్సిన లక్షణం ఇది కాదని ఎవరైనా సరే దాడులకు పాల్పడేవారు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆమె కోరారు.

ఉమాదేవి



రూ.2 లక్షల నగదు అందజేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

కోర్టు భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి రూ.2 లక్షలు

ఘట్కేసర్, డిసెంబరు 13, ప్రభాతవార్త: మేడిపల్లిలో నిర్మిస్తున్న జిల్లా న్యాయస్థాన భవనానికి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి రూ.2 లక్షలు అందించారు. ఘట్కేసర్ మున్సిపల్ మాజీ వైస్చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు శనివారం బోయిన్పల్లిలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి మల్లారెడ్డిని కలిసి కోర్టు నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే రూ.2 లక్షల నగదును ఘట్కేసర్ న్యాయవాదులకు అందజేశారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు కొమ్మిడి రాఘవరెడ్డి, పాలడుగు అమరేందర్రెడ్డి, కొమ్మిడి అనురాధరెడ్డి, వంగేటి ప్రభాకర్రెడ్డి, మధుకర్రెడ్డి, శ్రీనివాస్, మొల్గురం ధన్రాజ్, ప్రశోబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ను కలిసిన సిడితండా సర్పంచ్ గబ్రు చౌహాన్

ఎమ్మెల్యేను కలిసిన సిడితండా సర్పంచ్

నందిగామ, డిసెంబరు 13, ప్రభాత వార్త:నందిగామ మండలం సిడి తండా సర్పంచ్ గా గెలుపొందిన గబ్రు చౌహాన్ ట్రబుల్ షూటర్స్ గా పేరొందిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్ రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిలను కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలే అత్యధిక గ్రామాల్లో సర్పంచులు గెలుపొందారని అన్నారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించడం అదృష

నేడు కొమురవెల్లి మల్లన్న కళ్యాణం

-తరలిరానున్న ప్రముఖులు, భక్తులు

స్వామివారి కళ్యాణానికి సిద్ధంచేసిన వేదిక

కొమురవెల్లి, డిసెంబరు 13, ప్రభాతవార్త:

కొమురవెల్లి మండల కేంద్రంలో భక్తుల కొంగుబంగారంగా పేరుగాంచిన శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం కన్నులపండువగా నిర్వహించడానికి పటిష్టమైన ఏర్పాట్లుచేశారు. చీమచిటుక్కుమన్నా పట్టుకోవడానికి 90 సిసి కెమెరాలుతోపాటు 300మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. ఈనెల 14న ఆదివారం 10:45 గంటలకు దేవాలయం ఆవరణలో తోటబావివద్ద స్వామివారి కల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించడానికి కళ్యాణవేదిక ముస్తాబు చేశారు. ఆలయాన్ని రంగురంగులవిద్యుద్దీపాలతో అలంకరించారు. మల్లన్న కల్యాణం జరుగనుండడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లుచేశారు. కల్యాణాన్ని వీక్షించడానికి సుమారు మూడెకరాల స్థలంలో కల్యాణవేదికతోపాటు భక్తులసౌకర్యార్థం చలవపందిళ్ళను ఏర్పాటు చేశారు. గర్భాలయం నుంచి ఉత్సవ విగ్రహాలను 30కిలోలతో తయారు చేసిన వెండిసింహాసనంపై ఊరేగింపుగా కల్యాణవేదిక అయిన తోటబావి వద్దకు తీసుకొస్తారు. కల్యాణంలో స్వామివారి తరపున పడిగన్నగారి వంశస్థులు, అమ్మవారి తరపున మహదేవుని వంశస్థులు పాల్గొంటారు. కార్యక్రమానికి ప్రభుత్వం తరపున దేవాదాయశాఖమంత్రి కొండా సురేఖ స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పిస్తారని ఆలయ అధికారులు తెలిపారు. కళ్యాణం అనంతరం సంక్రాంతికి వచ్చే మొదటి ఆదివారం నుంచి 10వారాలపాటు మల్లన్నజాతర జరుగుతుంది. కాగా, కళ్యాణానికి ప్రత్యేక అధికారులుగా రామకృష్ణ, సుధాకర్, వ్యవహరించనున్నారు. ఆలయ ఈవో టంకాల వెంకటేశ్ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ ఏర్పాట్లను పూర్తిచేశారు. కాగా, పంచాయతీ ఎన్నికలకోడ్ అమల్లో ఉండడంతో ఈయేడు కళ్యాణానికి వీఐపి, వివిఐపి పాసులను రద్దుచేశారు.

గ్రామ సర్వోతోభివృద్ధికి కృషి..

-కత్తెర గుర్తుకు ఓటువేయండి.. అభివృద్ధి చూడండి



ప్రచారం చేస్తున్న అభ్యర్థి సంగమేశ్వర పటేల్

నారాయణాఖేడ్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

అభివృద్ధిచేస్తా ఆదరించండి. ఆడపిల్లపెళ్ళికి రూ.11000వేలు కానుకగా ఇస్తానని తనను గెలిపించాలని అంత్వార్‌గ్రామానికి చెందిన పి.సంగమేశ్వర పటేల్ అన్నారు. అంత్వార్ గ్రామసర్పంచిగా గెలిపించండి.. అంత్వార్ గ్రామ సర్పంచిగా కత్తెరగుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని గ్రామసర్పంచ్ అభ్యర్థి సంగమేశ్వరపటేల్(బస్సు పటేల్) అన్నారు. శనివారం గ్రామంలోని వివిధ వార్డుల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తను సర్పంచ్‌గా గెలిచిన అంత్వార్‌గ్రామంలో ప్రతి ఆడపిల్ల పెళ్లికి రూ.11,000, ఎవరింట్లోనైనా అనుకోకుండా అశుభకార్యాలు జరిగితే రూ.10,000 ఆర్థికసాయం చేస్తానన్నారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుతోపాటు యువకులకు క్రీడారంగంలో తగిన శిక్షణకార్యక్రమాలు ఏర్పాటు చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆయనవెంట గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి తానూ తోడ్పడతానని, గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను తనసమస్యగా భావించి అభివృద్ధికై వెన్నంటి ఉంటానని, కత్తెరగుర్తుకు ఓటువేసి ఆశీర్వదించాలని ఆయన గ్రామస్థులను వేడుకున్నారు. ప్రజలకు తాను వెన్నుదన్నుగా ఉంటానని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేను కలసిన బిఆర్ఎస్ నూతన సర్పంచ్‌లు

ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్ వార్డ్‌మెంబర్లు

సదాశివపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త:

నియోజకవర్గానికిచెందిన బిఆర్ఎస్‌పార్టీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ఎమ్మెల్యేను శనివారం సదాశివపేట, సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కోల్కార్, చిమ్నాపూర్, ముబారక్‌పూర్-ఎ, పసల్వాది, సైదాపూర్, మాలపాడు, కొండాపూర్, జూల్కల్, బేగంపేట్ గ్రామాల నూతనసర్పంచ్‌లు ఎమ్మెల్యేను కలిశారు. కోల్కార్ గ్రామం నుంచి కాంగ్రెస్‌పార్టీ నుంచి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేశారు. వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచులకు, వార్డుమెంబర్లకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి పూర్తి మద్దతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తొలి విడతలో బిఆర్ఎస్‌పార్టీ బలపరిచిన సర్పంచ్. వార్డు మెంబర్లను గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, వార్డుమెంబర్‌లు, పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాపురమణ పురస్కార ప్రదానోత్సవం

నాంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త: బాపు రమణ అకాడమీ హైదరాబాద్ ఆత్రేయపురం ఆధ్వర్యంలో నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా.నందమూరి తారకరామారావు కళావేదికలో 11వ బాపురమణ పురస్కార ప్రదానోత్సవం 15 సోమవారం రాత్రి 6గంటల నుండి ఘనంగా జరపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు కె.రఘురామకృష్ణంరాజు, డా.కె.వి.రమణా చారి, ఎన్.శారద, ఆమని, శరత్ తదితరులతో కలిసి బాపు జయంతి సందర్భంగా ప్రముఖ కార్టూనిస్టు సుభానికి బాపు పురస్కారం; ప్రముఖ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావుకు రమణ పురస్కారం; ప్రముఖ సినీనటుడు, నిర్మాత, మాజీ ఎంపి మాగంటి మురళీమోహన్‌కు జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేస్తారని, అనంతరం ప్రముఖ కార్టూనిస్ట్ సుభాని కార్టూన్ పుస్తకం, కార్టూనిస్టు రామకృష్ణ ఫౌండేషన్ సమర్పిస్తున్న బొమ్మన్ కార్టూన్ల పుస్తకాలను ఆవిష్కరిస్తారని వెల్లడించారు. కార్యక్రమానికి బాపురమణల అభిమానులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని ఆస్వాదించి విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

కంటోన్మెంట్, డిసెంబరు 13 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి హన్‌మాన్ నగర్‌లో నివాసం ఉంటున్న మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ నివాసంలో శనివారం నిర్వహించిన 35వ మహాపడిపూజకు ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, మార్కెట్ చైర్మన్ ఆనంద్‌బాబు, తెలంగాణ ఉద్యమనేత గజ్జెల నాగేశ్, మాజీ బోర్డు మెంబర్లు పాండుయాదవ్, అనితాప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా నూతన డివిజన్లు

-పటాన్‌చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం

-జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్‌ను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్

కమిషనర్‌కు పత్రం అందిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, డిసెంబరు 13, ప్రభాతవార్త:

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి డివిజన్ల విభజన ప్రక్రియను జనాభా, ఓటర్ల ప్రాతిపదికన చేపట్టాలని పటాన్‌చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ ఆర్వి కర్ణన్‌ను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని బల్దియా కార్యాలయంలో కమిషనర్‌ని కలిసి నూతన డివిజన్ల ఏర్పాటుపై అభ్యంతరాలను నివేదిక రూపంలో అందించారు. ఈ సందర్భంగా ప్రజలు, పుర ప్రముఖులు, మాజీప్రజాప్రతినిధుల నుండి వచ్చిన అభ్యంతరాలను, సలహాలను కమిషనర్‌కు వివరించారు. ప్రధానంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో 1లక్ష20వేలకు పైగా ఓటర్లు, 2లక్షల జనాభా నివసిస్తుందని తెలిపారు. పాత అమీన్‌పూర్ మండలం, అమీన్‌పూర్ మున్సిపల్ కలిపి కేవలం రెండు డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేశారని, పరిపాలన వికేంద్రీకరణ, సౌలభ్యం కోసం కిష్టారెడ్డిపేట, బీరంగూడ, అమీన్‌పూర్, పిజిఆర్ కాలనీల పేరిట 30వేల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో తెల్లాపూర్, ముత్తంగి డివిజన్లు ఏర్పాటుచేశారని, వీటిపరిధిలోగల రెండు పడకగదుల ఇళ్ళ సముదాయాల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని కోరారు. తెల్లాపూర్ పరిధిలోని 450గృహాలు ప్రస్తుతం భారతీనగర్ డివిజన్ పరిధిలో ఉన్నాయని, వీటిని తిరిగి తెల్లాపూర్ డివిజన్లో కలపాలని కోరారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండేవిధంగా పటాన్‌చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం సైతం ఏర్పాటుచేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఆర్వి కర్ణన్ అభ్యంతరాలను, సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రవేశ ఎంపిక పరీక్ష ప్రశ్నాపత్రాలను విడుదలచేస్తున్న అధికారులు

వర్గల్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

జవహర్‌నవోదయ విద్యాలయ వర్గల్‌లో 2026-27 విద్యాసంవత్సరంలో 6వతరగతిలోప్రవేశానికై నిర్వహించిన ప్రవేశపరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ తెలిపారు. ఉమ్మడి మెదక్‌జిల్లాలో మొత్తం 4754మంది అభ్యర్థులు రిజిస్టర్‌చేసుకోగా, 3976 మంది హాజరయ్యారని, 778మంది గైర్హాజర్‌కాగా, 83.63శాతం హాజరైనట్లు తెలిపారు. మెదక్‌జిల్లాలో 6కేంద్రాలలో 1197మందికిగాను 1002 అభ్యర్థులు హాజరుకాగా, 195మంది గైర్హాజరయ్యారని, సిద్దిపేట జిల్లాలో 7కేంద్రాలలో 1739మందికిగాను 1453మంది హాజరుకాగా, 286మంది గైర్హాజర్ అయ్యారు. సంగారెడ్డిజిల్లాలో 9కేంద్రాలను ఏర్పాటుచేయగా 1818 మంది అభ్యర్థులకుగాను 1512మంది హాజరుకాగా, 306మంది అభ్యర్థులు గైర్హాజర్ అయ్యారని తెలిపారు. ఉమ్మడి మెదక్‌జిల్లాలో 22పరీక్షాకేంద్రాల్లో నిర్వహించిన ప్రవేశపరీక్ష విజయవంతంగా పూర్తయ్యిందని పేర్కొన్నారు. పరీక్షనిర్వహణకు సహకరించిన మూడుజిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలుతెలిపారు. పరీక్షాకేంద్రాలను సంబంధిత మండల విద్యాధికారులు, రెవెన్యూవిభాగం అధికారులు సందర్శించడం జరిగిందని, పరీక్షా కేంద్రాలవద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఉమ్మడిజిల్లా వైద్యాధికారులు అన్నికేంద్రాలకు ఆరోగ్యశాఖ సిబ్బంది ని పంపించడం జరిగిందని ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బుడగజంగం సోదరులు

కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

నారాయణఖేడ్ మండల పరిధిలోని భానాపూర్ గ్రామ పంచాయతీ చెందిన సుమారు 50మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన బుడగజంగం సోదరులు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. చేరినవారిలో లక్ష్మణ్, రమేష్, సిరువతి లక్ష్మణ్, సుభాష్, కిష్టయ్య, సాయిలు, చిన్న, పెంటయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కాంగ్రెస్ పార్టీ కండావాలు కప్పి ఎమ్మెల్యే సంజీవరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, హన్మండ్లు, అంజయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

నాగల్‌గిద్ద, డిసెంబరు 13, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నాగల్‌గిద్దకు చెందిన మాజీ సర్పంచ్ దేవదాస్‌రావు పాటిల్(80) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. నాగల్‌గిద్ద పంచాయతీకి 5సార్లు సర్పంచ్‌గా 25సంవత్సరాలపాటు సేవలు అందించారు. మాజీ సర్పంచ్ మృతిచెందినట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్‌రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీసభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్‌లు ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు.

కాంగ్రెస్‌కు మద్దతు పలుకుదాం గ్రామాలను అభివృద్ధిచేసుకుందాం

-పంచాయితీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పంచాయతీ ఎన్నికల ప్రచారంచేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సిర్గాపూర్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులకు ఓట్లతో మద్దతుపలికి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. శనివారం మండల పరిధిలోని కడపల్, పోచపూర్, బొక్కస్‌గామ్, అంతర్గామ్ గ్రామాల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయాగ్రామాల్లో ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిని దృష్టిలోపెట్టుకుని కాంగ్రెస్ మద్దతు దారులకు పంచాయతీ కుర్చీలు అప్పగించాలని వినతిచేశారు. అభివృద్ధిని విస్మరించిన ప్రతిపక్షపార్టీల మాయమాటలకు ప్రజలు లోనుకాకుండా అభివృద్ధే లక్ష్యంగా పాలనసాగిస్తున్న కాంగ్రెస్ మద్దతుదారులను భారీమెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఆయాగ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యేను గ్రామస్థులు ఘనంగా స్వాగతంపలికారు. గ్రామాల్లో నెలకొన్న కుక్కలబెడదను తొలిగించేలా సంబంధిత అధికారులు తగుచర్యలు తీసుకోవాలని మండలప్రజలు ఎమ్మెల్యేకు వినతి చేసుకున్నారు.

ఎన్నికలలో గెలిచిన, ఓడిన అభ్యర్థులను సన్మానించిన జగ్గారెడ్డి

సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుమెంబర్లను సన్మానించిన నిర్మలారెడ్డి

సదాశివపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త:

నేను ఓడిపోయినప్పటికీ నాభార్య నిర్మల గెలిచిందని టిజిఐఐసి అధ్యక్షులు జగ్గారెడ్డి అన్నారు. మొదటివిడత పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్‌గా వార్డు మెంబర్లుగా పార్టీ తరపున పోటీచేసి గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఓడిపోయినవారికికూడా మీవెనకాల నేనున్నానని ఓదారుస్తూ ధైర్యాన్ని నింపారు. మల్కాపూర్ చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గెలిచినవారికి, ఓడిన వారికి అందరికీ టిజిఐఐసి చైర్మన్ నిర్మలారెడ్డి పార్టీకండువా కప్పి సన్మానించారు. మన ప్రభుత్వం ఇంకా మూడు సంవత్సరాలు ఉంటుందని తర్వాత కూడా మనమే ఉంటామని గ్రామాలలో అవసరమైన అభివృద్ధి పనులు చేయాలని మౌలిక వసతులు కల్పించాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ఉపసర్పంచ్‌లకు ఆమె దిశానిర్దేశంచేశారు. ఓడిపోయినవారు కూడా ఆభావనలో ఉండకుండా గ్రామాలలో అభివృద్ధికోసం పనిచేయాలని సూచించారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ నేను ఓడిపోయినప్పటికీ, తననియోజకవర్గంలో అత్యధిక సర్పంచ్‌స్థానాలను కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచారని ఇందుకు నిర్మల కృషి ఎంతైనా ఉందని అందుకే వారిని గెలిపించడంలో ఆమె గెలిచిందని అన్నారు. ఈకార్యక్రమంలో సంగారెడ్డి, సదాశివపేట, కంది, కొండాపూర్ మండలాలకు సంబంధించిన గెలిచిన, ఓడిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, పార్టీ అభిమానులు, సిడిసి చైర్మన్ రామ్‌రెడ్డి, సదాశివపేట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సిద్దన్న, ఆయామండలాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నేడే 'పంచాయతీ' పోరు...

-మండలంలో 16 గ్రామ పంచాయతీలు, 138 వార్డులు...

-మొత్తం ఓటర్లు 19,703..



రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబరు 13, ప్రభాతవార్త:

రామాయంపేట మండలంలో గ్రామ పంచాయతీ 2వవిడత సాధారణ ఎన్నికలు నేడు జరగనున్నాయి. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండలవ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది.

ఈ ఎన్నికల్లో మొత్తం 19,703 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మండలంలో 16 గ్రామ పంచాయతీలకు గాను 70 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 138 వార్డులకు గాను 17 వార్డులు ఏకగ్రీవంకాగా 121 వార్డులకు ఎన్నికలు జరగనుండగా, 275మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎంపిడిఓ షాజీలొద్దిన్ తెలిపారు. కాగా ఎన్నికల నిర్వహణ కోసం 17మంది రిటర్నింగ్ అధికారులను నియమించారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు 138మంది ప్రిసైడింగ్ అధికారులతోపాటు 26మంది రిజర్వ్ అధికారులను ఏర్పాటు చేశారు. అదనంగా 162 మంది ఇతర పోలింగ్ అధికారులు విధుల్లో పాల్గొననున్నారు. ఎన్నికల పర్యవేక్షణ కోసం 5 జోనల్ అధికారులను నియమించారు.

ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములు కావాలని ఎన్నికల అధికారులు కోరారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తా..

ప్రచారంచేస్తున్న స్వతంత్ర్య అభ్యర్థి సొజన్యసంగయ్యస్వామి

నారాయణఖేడ్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

ఆదరించండి అభివృద్ధి చేస్తానని నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి సొజన్య సంగయ్యస్వామి అన్నారు. శనివారం ఆయన గ్రామస్థులతో కలిసి ముమ్మరంగా జుక్కల్ గ్రామం జుక్కల్ తండాలో ఎన్నికలప్రచారం చేశారు. ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామప్రజలు తన ఉంగరంగుర్తుకు ఓటువేసి గెలిపిస్తే అన్నిరంగాల్లో అభివృద్ధిచేస్తానని చెప్పారు. ముఖ్యంగా గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, నీటిసరఫరా పకడ్బందీగా చేస్తానని హామీ ఇచ్చారు. యువకుడినైన తనను గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా స్థానికంగా గ్రామంలో అందుబాటులో ఉండి అన్నిరకాలుగా గ్రామాభివృద్ధికి కృషిచేస్తానని చెప్పారు.

విద్యావంతులతోనే అభివృద్ధి

-సత్యగామ గ్రామసర్పంచ్ అభ్యర్థి బాయిని శ్రీనివాస్

నారాయణఖేడ్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

విద్యావంతులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సత్యగామగ్రామ సర్పంచ్ అభ్యర్థి బాయిని శ్రీనివాస్ అన్నారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని సత్యగామగ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేస్తానని వెంకటాపూర్‌గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాయిని శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుతోపాటు, నిరుద్యోగులకు వివిధ పోటీపరీక్షల శిక్షణాకేంద్రాన్ని గ్రామంలో ఏర్పాటుచేస్తామని చెప్పారు. గ్రామంలో తాగునీటి మౌలిక సదుపాయాలు, రోడ్డు, నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తానని చెప్పారు. గురువారం గ్రామంలోని వివిధ వార్డులలో తన మద్దతుదారులతో కలిసి కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పోలింగ్ సామగ్రిని సిద్ధంచేస్తున్న అధికారులు

పోలింగ్ సిబ్బందికి సూచనలను ఇస్తున్న ఎంపిడివో విజ్ఞేశ్వర

వెల్దుర్తి, డిసెంబరు 13, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మాసాయిపేటలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మూడోవిడత జరిగే పోలింగ్ కోసం సామగ్రి కొని సిద్ధంచేస్తున్న సందర్భంగా శనివారం పోలింగ్ సిబ్బందికి స్థానిక ఎంపిడివో విజ్ఞేశ్వర పలు సూచనలు తెలియజేశారు.

పోలింగ్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

-ఎంపిడివో మధులత..

పోలింగ్ సామగ్రిని పరిశీలిస్తున్న ఎంపిడివో మధులత

నర్సాపూర్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

నర్సాపూర్ మండలంలో స్థానిక సంస్థ లెన్నికల్లో పోలింగ్ సిబ్బంది, అధికారుల తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపిడివో మధులత అన్నారు. శనివారం నర్సాపూర్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఈనెల 17న మూడోవిడతలో నిర్వహించే పోలింగ్‌కోసం అధికారులు సామగ్రిని సిద్ధంచేస్తున్నారు. ఈసందర్భంగా ఎంపిడివో మధులత సిద్ధంచేస్తున్న పోలింగ్ సామగ్రిని పరిశీలించారు. ఎంపిడివో మధులత మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది, అధికారులు పోలింగ్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ సిబ్బందికి, అధికారులకు పలుసూచనలను సలహాలను ఇచ్చారు. ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా సాగేవిధంగా చూడాలని పోలింగ్ సిబ్బందికి అధికారులకు ఆమె సూచించారు.

మహిళా శక్తి..... పల్లె ప్రగతి...

పావన్నపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త:

వంటింటికే పరిమితమైన రోజుల నుండి పల్లె ప్రగతిలో ముఖ్య పాత్ర పోషించేస్థాయికి, ఓటు హక్కు కూడా లేకుండా వివక్ష పొందిన రోజుల నుండి గ్రామాన్ని, దేశాన్ని పాలించే స్థాయికి మహిళలు ఎదిగారు. పల్లె ప్రగతిలో మహిళల పాత్ర పోషించేందుకు ఎందరో మహిళలు వంటగదిని వదిలి గ్రామాన్ని పాలించేందుకు ముందుకు వచ్చి స్థానిక సమరంలో తమ ఉనికితో ప్రభంజనాన్ని చాటి మహారాణులుగా వెలుగొందారు. మండల కేంద్రమైన పావన్నపేటలో లింగంపేట పావనిసరేందర్‌గౌడ్, కొత్తపల్లిలో కుమ్మరి పద్మాజగన్నాథం, మల్లంపేట పుట్టి పద్మారమేష్, కందిపల్లి పుట్టి భాగ్యమ్మఎల్లయ్య, నామాపూర్ బేతమ్మదశరథ్, గాజుల గూడెం మణెమ్మ, డాక్యతండా స్వప్నహీరాలాల్, బాచారం పవిత్ర దుర్గయ్య, పోచ్చెన్‌పల్లితండా బుజ్జిబాయి, శనాయిపల్లి సంగమ్మ సుదర్శన్, అన్నారం గంట రాణి, మిన్సూర్ సృజన ఏసు, యూసఫ్‌పేట అనితానరేందర్‌రెడ్డి, కొడుపాక గౌరీరాజ్ పంకజ, లక్ష్మీనగర్ విజయదుర్గ నాని, జయపురం అనసూజ, నాగ్సాన్‌పల్లి దండెం సుశీలదుర్గేశ్, సీతానగర్ రేణమ్మ, ఆరేపల్లి రజితరాజశేఖర్, శేరిపల్లి అనితరమేష్‌లు సర్పంచులుగా ఎన్నికయ్యారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన సర్పంచ్

గుమ్మడిదల, డిసెంబరు 13, ప్రభాతవార్త:

గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కానుకుంట సర్పంచ్ ఇప్ప పెంటరెడ్డి, ఉపసర్పంచ్ పాషా, గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అంజాత్ ఖాన్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పలుగు మల్లారెడ్డి, ఇప్ప నర్సింహారెడ్డి, జుర్రు వెంకటేష్, గడ్డం యాదగిరి, బొడ్డు వీరేష్, కెయస్‌జి యువసేన మండల అధ్యక్షులు పోతురాజు సుధాకర్, సాకలి మురళి, సందీప్, గణేష్, నర్సింగ్‌రావు, కాంతి, స్వామి, గ్రామపెద్దలు బాల్‌రెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు నచ్చడం వల్లే చేరికలు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబరు 13, ప్రభాతవార్త : రేవంత్‌రెడ్డి సర్కార్ సంక్షేమపథకాలు నచ్చడంవల్లే కాంగ్రెస్‌పార్టీలో పలువురు చేరుతున్నారని కూకట్‌పల్లి కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్న